ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఉపాధికి ఆధార్ తిప్పలు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో కూలీల్లో ఆందోళన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఉపాధి హామీ కూలీలకు ఆధార్ అనుసంధానం చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కొంత మందికి ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ అనుసంధానంతో వేతనాలు చెల్లించే విధానం అమలు ఈనెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చింది. పని దినాలు, రోజువారీ కూలీ పెంచాలని ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వం కొత్త నిబంధనలు అమలులోకి తెస్తుంది. ఉపాధి కూలీలకు ఆధార అనుసంధానం చేస్తేనే వేతనాలు చెల్లిస్తామని చెప్పడాన్ని ఉపాధి కూలీలు, సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

వేతనాలు చెల్లింపుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయడం వల్ల ప్రతి గ్రామంలో సుమారుగా పది శాతం కూలీలు ఆధార్ అనుసంధానం జరగక వచ్చే నెలలో వేతనాలు ఎలా పొందాలా? అని ఆందోళన చెందుతున్నారు. కూలీలలో ఎక్కువగా వృద్ధులు ఉండటం వల్ల వారికి వేలిముద్రలు పడకపోవటంతో ఆధార్ అనుసంధానం కావడం లేదు. కొంతమందికి అసలు ఆధార్ కార్డు లేకపోవడం, కొత్తగా పెళ్లయిన వారికి వధువు ఆధార్ కార్డు తల్లిదండ్రుల రేషన్ కార్డుకు లింక్ అయ్యి ఉండటం ఇలా పలు రకాల సాంకేతిక కారణాల వల్ల ఎంతో మంది ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు చేస్తున్న వారికి పనులు చేసి చేసి వేలి ముద్రలు అరిగి పోవడం వల్ల సరిగా వేలిముద్రలు పడటంలేదని, ఎన్నిసార్లు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లినా ఉపయోగం ఉండటం లేదని వారు వాపోతున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ విధానం వల్ల ఉపాధి కూలీలు భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు గురవుతారని, పేస్‌యాప్, వేలిముద్రులు వేయించడం, లోకేషన్‌లు ఏర్పాటు చేయడం వీటి వల్ల సర్వర్‌లు సరిగ్గా పని చేయకపోవడం కొన్ని గ్రామాల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయని అంటున్నారు.

పల్నాడు జిల్లా పరిధి 5,37,669 మందికి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా అందులో ప్రస్తుతం పనిలో ఉన్న వారు 4,27,126 మంది ఉపాధి కూలీలున్నారు. గతంలో కూలి రేటు రూ.242 ఉండేది. పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు, ఇతర సౌకర్యాల కోసం కాస్తంత భృతి ఇచ్చేవారు. కాని ప్రస్తుతం అదే కూలిరేటును రూ.272 చేసి అందులోనే పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు సౌకర్యం, పనిముట్ల, మరమ్మతులు, పని ప్రదేశం దూరంగా ఉంటే ఇచ్చే ప్రయాణి చార్జీలు, ఇలా మెత్తంగా కలపడం వల్ల కూలీలకు మిగిలేది అరకొరే. ప్రస్తుతం పనిముట్ల కూడా ఇవ్వడంలేదని, తామే సొంతంగా తెచ్చుకొని పనులు చేస్తున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని సమస్యల మధ్య కొత్తగా ఆధార్ అనుసంధాన సమస్యలను తెచ్చి పెడుతున్నారని అసహనానికి గురవుతున్నారు.

తాడేపల్లిలో సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతున్న పి.మధు

బంద్ దాక తీసుకురావొద్దు

సిపిఎం నేత, మాజీ ఎంపీ పి.మధు - మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ కార్మికుల సమస్యను త్వరగా పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచిదని, సమస్యను బంద్ దాకా తీసుకురానివ్వద్దని ప్రభుత్వానికి మాజీ ఎంపీ పి.మధు సూచించారు. తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. పోరాటం అభినందనీయమని, ఇదేవిధంగా ఐక్యంగా పోరాడితే విజయం సాధించి తీరుతారని చెప్పారు. పోరాటాల వల్లే హక్కులు సాధించు కుంటామన్నారు. డబ్బులు లేవని అంటున్న ప్రభుత్వానికి ఎక్కడున్నాయో తాము చెబుతా మని, ఇసుక, మద్యంతో పెద్దఎత్తున అక్రమ సంపాదన పోగుపడుతోందని అన్నారు. మున్సి పల్ కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించాలని, వారి కాళ్లు కడగటం కంటే వారు బతకడానికి సరిపడా జీతం ఇవ్వడం అవసరమని చెప్పారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచడంతో పాటు ఇళ్లస్థలాలు, ఇళ్లు నిర్మించి కాలనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం కోరడం నేరం కాదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజల మద్దతు ఉందని చెప్పారు. కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిఐటియు నాయకులు ఎం.రవి, కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, ఎ.శౌరిబర్తులం, కె.వెంగమ్మ, నాగమణి, డి.విజయబాబు, వి.శాస్త్రి, ఎం.డేవిడ్‌రాజు, సిహెచ్.మరియదాసు, కృష్ణతులసి, ఆర్.వేణు, కుశలవరావు, ఎఐటియుసి నాయకులు పి.వెంకటయ్య, ఎం.రామారావు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా దాచేపల్లిలో పోటీ కార్మికులను అడ్డుకుంటున్న సమ్మె కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు

గుంటూరులో చేతులకు సంకెళ్లతో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఎస్‌పిడి వైఖరి మార్చుకోవాలి

చేతులకు సంకెళ్లతో ఉద్యోగుల నిరసన 16వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను భయపెట్టటానికి సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షోకాజు నోటీసులు ఇవ్వటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. తక్షణమే ఎస్‌పిడి చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌పిడి చర్యలకు నిరసనగా గురువారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. పలు జిల్లాల్లో షోకాజులు ఇచ్చారని, సమ్మె విరమించకపోతే టెర్మినేషన్ పేరుతో భయపెట్టాలని చూస్తున్నార్నారు. సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ప్రతీ పౌరుడికీ ఉందని, కానీ ఉద్యోగుల్ని భయపెట్టాలని ఎస్‌పిడి ప్రయత్నించటం అప్రజాస్వామికం అన్నారు. చట్టబద్ధంగా సమ్మెకు 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చామని, 16 రోజులుగా సమ్మె జరుగుతోందని గుర్తు చేశారు. దాదాపు నెల రోజులపాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా ఉద్యోగుల్ని బెదిరించటం సరికాదన్నారు. ఉద్యోగులు కొత్త కోరికలు కోరట్లేదని, గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ▶ 2లో

గ్రూప్-2 అభ్యర్థులు ప్రతిరోజూ పత్రికలు చదవాలి : ఎమ్మెల్సీ కెఎస్ 6లో

గుంటూరులో ఎద్దుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

4, 5 లో

అంగన్వాడీల పోరాటానికి విశాల మద్దతు

పల్నాడు జిల్లా వినుకొండలో నోరు, కళ్లు, చెవులు మూసుకుని అంగన్వాడీల నిరసన

విలేకర్లతో మాట్లాడుతున్న వైసిపి మహిళా కార్పొరేటర్లు

సొంతింటి చిరునామాతోనే మంత్రి ఓటు బదిలీ

ఖాళీ స్థలమంటూ అనవసరంగా వివాదం చేస్తున్న టిడిపి

మీడియాతో వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంత్రి విడదల రజనీ ఓటు బదిలీ దరఖాస్తుపై టిడిపి నాయకులు అనవసరంగా వివాదం చేస్తున్నారని వైసిపి కార్పొరేటర్లు విమర్శించారు. ఈ మేరకు వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. మంత్రి విడదల రజినిని పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన రోజు నుంచి టిడిపి నాయకులకు నిద్ర కూడా సరిగా పట్టడం లేదని, అందుకే ఆమె ఓటు మార్పునకు సంబంధించి పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత ఇల్లు చిరుమానాతో చిలకలూరిపేట నుంచి గుంటూరుకు ఓటు మార్పిడికి దరఖాస్తు చేస్తే... అది ఖాళీ స్థలం అంటూ టిడిపి నాయకులు అసత్య ప్రచారం చేశారని అన్నారు. శ్యామలానగర్ 2వ లైనులోని సాయిగ్రాండ్ అపార్టుమెంట్ మొదటి అంతస్తు ఫ్లాట్ ▶ 2లో

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక గదులు

ఇహెచ్‌ఎస్ ఉన్న వారికి జిజిహెచ్‌లో మెరుగైన వైద్యం

సమీక్షలో సూపరింటెండెంట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్‌ఎస్)ను పక్కాగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆసుపత్రి శుశ్రుత హాలులో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఇహెచ్‌ఎస్ అమలు తీరుపై ఆయన సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక రూమ్‌లను కేటాయిస్తామని తెలిపారు. ఆస్పత్రిలో నిష్ణాతులైన వైద్యులున్నారని, అన్ని సదుపాయాలూ ఉన్నాయని చెప్పారు. స్పెషలిటీ వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వారికి అవసరమైన వైద్యుల వద్దకు పంపించి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ జి.ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వైద్యపరమైన సమస్యలును పరిష్కరించడానికి కషి చేస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగులకు కూడా ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

ఎస్‌సి సంక్షేమ సంఘంలో నియామకాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర షెడ్యూలు కులాల సంక్షేమ సంఘంలో గుంటూరుకు చెందిన ఇద్దరు ఉద్యోగులకు ప్రాతినిధ్యం లభించింది. రాష్ట్ర అడిషినల్ సెక్రటరీ జనరల్‌గా గుంటూరు ఎస్‌సి కార్పొరేషన్ పరిపాలన అధికారి అంబటి అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా పంచాయతీరాజ్ శాఖకు చెందిన సీనియర్ అసిస్టెంట్ పోపూరి చినబాబును నియమిస్తూరాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

వికలాంగుల హక్కులకు రక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వికలాంగుల హక్కులకు ఎవ్వరూ భంగం కల్గించరాదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి కోరారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని వికలాంగుల సంక్షేమ కార్యాలయం, వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వికలాంగులకు కల్పించిన హక్కుల గురించి, న్యాయసేవాధికార చట్టంపై వివరించారు. న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే అర్హులైన వారికి న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. వికలాంగుల సంక్షేమశాఖ రాష్ట్ర డైరక్టర్ రవిప్రకాష్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, వివిధ శాఖల అధికారులు కృష్ణవేణి, సువార్త, స్వాతి ప్రసంగించారు.

సొంతింటి చిరునామాతోనే మంత్రి ఓటు బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

నంబరు 101ని మంత్రి రజిని సొంతంగా కొనుగోలు చేశారని, కొన్ని నెలల క్రితం గృహ ప్రవేశం కూడా పూర్తయిందని చెప్పారు. ఇక్కడే నివాసం ఉంటున్న మంత్రి, తన సొంత ఇంటి అడ్రస్‌తో ఓటు మార్పించుకుంటే తప్పు ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో మహిళా కార్పొరేటర్లు బూసి రాజలత, ఉడుముల శ్రీలక్ష్మీ, వంగల హేమలత, ఎక్కలూరి మారుతి, బోడపాటి ఉషారాణి, మల్లిబోయిన శ్రీవల్లి, నగర మహిళా అధ్యక్షులు ఝాన్సీ మాట్లాడారు.

మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని లచ్చనగుడిపూడి నిబంధనలకి విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మట్టి తవ్వకాల ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. మైనింగ్ నిబంధనల ప్రకారం 20 అడుగులు తవ్వి చుట్టు బఫరింగ్ జోన్ 7 మీటర్లు వదలాలని కానీ అలాంటి చర్యలు ఏమి తీసుకోకుండా ఇస్తానుసరం తవేస్తునారన్నారు ఇంత జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ లేదని మైనింగ్ వలన చుట్టు బోర్లు అడగంటే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, మండల అధ్యక్షులు గులకవరపు నరేష్ , రాచర్ల నాగబాబు, నాగరాజు ,రామినేని సాంబశివరావు పాల్గొన్నారు.

నరసరావుపేట సమ్మె శిబిరంలో ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఎస్‌పిడి వైఖరి మార్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులరైజేషన్, మెచ్ఆర్‌పాలసీ అమలు, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వంటి హామీలను అమలు చేయాలని కోరారు. డిమాండ్లపై స్పందించకపోవటం వల్లే సమ్మెలోకి వెళ్లినట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం నియంతృత్వ ధోరణి మానుకొని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బెదిరించాలని చూస్తే సమ్మె ఉధృతం అవుతుందన్నారు. కార్యక్రమంలో జెఏసీ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, మహిళా విభాగం అధ్యక్షులు రాధా, సహాయ కార్యదర్శి శివపార్వతి, జ్యోతి, మాధవి, జాఫర్, సుభాని, చలపతి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఏంజెల్ టాకీస్ వద్ద ధర్నా చౌక్‌లో ఏపీ సమగ్ర శిక్ష కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. జేఏసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోతే వేతన జీవుల మనుగడ ఎలాగని ప్రశ్నించారు. సమ్మెలో పాల్గొంటున్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని, తనిఖీలంటూ ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. సమ్మె విచ్ఛిన్న ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. తమపట్ల విద్యాశాఖ అధికారులకు విశ్వాసం ఉంటే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పి.రామకృష్ణ, పి.సాంబశివరావు, అంజిరెడ్డి, కోటేశ్వరరావు నాయక్, శ్రీకాంత్, నజీముద్దీన్, బక్కయ్య, మస్తాన్, వీరాంజి, వై.సుబ్బాయమ్మ, రజిని, మంజూష, స్నేహలత, మమత, అంజమ్మ పాల్గొన్నారు.

ఇండో-ఇజ్రాయెల్ ప్రాజెక్టుకు 10న శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నకరికల్లు మండలం గుండ్లపల్లిలో ఇండో-ఇజ్రాయెల్ ప్రాజెక్టుకు ఈనెల 10న శంకుస్థాపన చేయనున్నట్టు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సాగులో అతితక్కువ నీటి వాడకంతో, రసాయనాలు తక్కువగా వాడి అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు, నూతన వంగడాలను ఎలా తయారుచేసుకోవచ్చు అనే విధానాలను రైతులకు నేర్పించే ఇండో ఇజ్రాయేల్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. గుండ్లపల్లి వద్ద 25.57 ఎకరాల్లో రూ.10.61 కోట్లతో ఈ నిర్మాణం జరగనుంది. అత్యాధునిక లేబరేటరీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ల్యాబ్‌లు ఏర్పాటు అవుతాయన్నారు. మిరప, కూరగాయలు, సాగు చేసే రైతులకు తగిన ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో కూడిన నిర్మాణంలో నర్సరీలు పెంపకం కోసం ఫ్యాన్‌లు, ప్యాడ్ వ్యవస్థతో కూడిన గ్రీన్‌హౌస్, హై టన్నెల్‌లు, వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు, ఫ్రీ కూలింగ్ ఛాంబర్‌లు, సహజ వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు నిర్మాణం చేస్తారు. గతంలో కుప్పంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగగా ఇప్పుడు రెండవదిగా పల్నాడులో ఈ ప్రాజెక్టు ఏర్పాటవుతుందని వివరించారు. మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అంబటి రాంబాబు పాల్గొంటారని తెలిపారు.

ఎన్నికలకు సమాయత్తం కండి : మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి శ్రేణులు ఎన్నికలకు సమాయత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులతో గురువారం చంద్రమౌళి నగర్ సాయిబాబారోడ్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ నాలుగున్నరేళ్లపాటు ప్రజలందరికీ వెల్లువలా సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. సిఎం పేదలందరి గుండెల్లో తిరుగులేని స్థానం సంపాదించారని, వచ్చే ఎన్నికల్లో మన బలం ఆయనేనని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ సంబంధించిన అన్ని కార్యకలాపాలు, ఎన్నికల కసరత్తును వేగవంతం చేసుకున్నామన్నారు. డివిజన్ల వారీ పర్యటనలు శుక్రవారం నుంచి డివిజన్ల వారీగా పూర్తిగా స్థాయిలో పర్యటనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డివిజన్లలో పాదయాత్ర, గెట్ టు గెదర్ లాంటి కార్యక్రమాలు చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. బూత్ కన్వీనర్లు లేని చోట కన్వీనర్లను నియమించడం, బూత్ ఏజెంట్లను క్రియాశీలకం చేయడం వంటి కార్యక్రమాలను డివిజనల్ పర్యటనల్లో పూర్తిచేస్తామన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీలో చిన్న, చిన్న విభేదాలు ఏవైనా ఉంటే పక్కన పెట్టి కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ కావటిమనోహర్‌నాయుడు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సంయమనంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని చెప్పారు. అందుకే దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాతంశెట్టి సీతారామాంజనేయులు కార్పొరేటర్లు మాట్లాడారు.

ఉండవల్లిలో పంచాయతీ అధికారి దాష్టీకం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లిలో పంచాయతీ అధికారి రాధాకృష్ణకుమారి తన దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారు. కార్మికులను మభ్యపెట్టి కార్మికలు పెంచిన జీతాల జిఒ రెండు రోజుల్లో తీసుకొస్తానని నమ్మబలికి పోటీ కార్మికులతో పనులు చేయించే పనికి పూనుకున్నారు. విషయం తెలుసుకున్న సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, ఈమని రామారావు మున్సిపల్ కార్మికులు అక్కడకు చేరుకుని పనులను అడ్డుకున్నారు. సమ్మెలో ఉన్న కార్మికులు పనిలోకి రాకపోతే తీసేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణకుమారి, సుపర్‌వైజర్ వెంకట్ తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. రూ.12 వేలు ఇస్తూ ప్రభుత్వానికి ఒత్తాసుగా రూ.16 ఇస్తామని చెప్పి కార్మికులను మోసం చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఉండవల్లి వరకే ప్రత్యేక జిఒ ఎలా వస్తుందన్నారు. ఇప్పటికైనా కార్మికుల మధ్య వైరుద్యాలు సృష్టించడం మానుకోవాలన్నారు.

వైసిపికి పోలీసు అధికారుల ఊగిడం

బూర్ల రామాంజనేయులు ఆరోపణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్తిపాడు వైసిపి నేత బాలసాని కిరణ్‌కు పోలీసు అధికారులు ఊడిగం చేస్తున్నారని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు ఆరోపించారు. గురువారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ ను డిఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు పొలిసు అధికారులు కట్టకట్టుకుని వెళ్లి బాలసాని కిరణ్ కార్యాలయానికి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఒక పార్టీ నియమించిన సమన్వయకర్తను పొలిసు అధికారులు విధి నిర్వహణ సమయంలో కలవడం, కేక్ కట్ చేసి అభినందనలు తెలపడంపై డిజిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. సమన్వయకర్త ఏ చట్టం మేరకు పొలిసు అధికారులకు బాస్ అయ్యాడో చెప్పాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఈ సంఘటనను పొలిసు శాఖ ఏ విధంగా సమర్ధించుకుంటుందో ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. ఇది పూర్తిగా సిసిఐ రూల్స్‌కి విరుద్ధమని, ఈ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు కంచర్ల శివరామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, పప్పుల దేవదాస్ పాల్గొన్నారు.

'ఓటమి భయంతో వైసిపిని వీడుతున్న నేతలు'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజాగ్రహానికి తట్టుకోలేక వైసిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓడిపోతామనే భయంతో వైసిపి పార్టీని వీడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సొంత పార్టీ ఎమ్మెల్యేలే వైసిపిని విమర్శించే పరిస్థితి ఏర్పడిందని, దీని నుంచి దృష్టి మరల్చడానికి జగన్‌మోహన్‌రెడ్డి నానాతంటాలు పడుతున్నారని అన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు అస్సలు విలువ లేదని జగన్‌ని కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. సిఎం అపాయిమెంట్ కోసం రెండు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎమ్మెల్సీ చేసిన డొక్కా అగ్రకులాల వారిని ప్రాథేయపడుతున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజమాష్టారు మాట్లాడుతూ 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్‌రెడ్డిలో అధికారం కోల్పోతాము అనే భయం పట్టుకుందన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 55,013
మిర్చి ఎగుమతి	: 53,966
మిర్చి నిల్వ	: 35,748

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 21,500
నెం.5	9,500 - 18,500
273	13,000 - 17,500
341	9,500 - 20,000
4884	15,500 - 15,500
నాన్ ఏసి	
తేజ	8,500 - 22,000
బడిగి	9,500 - 23,000
దేవనూరు డీలక్స్	9,500 - 19,500
తాలుకాయలు	5,000 - 13,000
ఏసి	
334	10,000 - 22,000
నెం.5	13,000 - 13,000
341	13,000 - 18,000
తేజ	10,700 - 23,000
బడిగి	14,000 - 14,000
దేవనూరుడీలక్స్	16,000 -16,000
తాలుకాయలు	7,500 -12,000

సామాజిక పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

వైయస్సార్ పెన్షన్ కానుక పథకం కింద మండలంలో మంజూరైన 114 నూతన పెన్షన్లు పింఛన్‌లను స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పంపిణీ చేశారు. గురువారం సామాజిక భద్రత కొత్త పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక భద్రత పెన్షన్లను రూ.3000కు పెంచి కొత్తవి ఇస్తున్నట్లు చెప్పారు. మండల పరిషత్ అభివృద్ధి అధి కారి బి.బాబు రావు, తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ ,పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్ సాంబశివరావు, జిడిసిఎంఎస్ డైరెక్టర్ కుర్రపాములు పాల్గొన్నారు.

నేడు షాపులు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లోని రెండు షాపులు నేడు శుక్రవారం ఉదయం 9-32 నిముషములకు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది కావున అందరు హాజరు కావాలని ఈఓ టి. శ్రీనివాస్ తెలిపారు.

శరణాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో మంగళగిరిలో ప్రథమ ఎంబీబీఎస్ వైద్యులు డాక్టర్ అట్లూరి గోపాలకృష్ణమూర్తి భార్య అట్లూరి జయలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బాల బాలికలకు అన్నదానం నిర్వహించారు. నవులూరు డాక్టర్ తోటలో ఉదయం జయలక్ష్మి సంస్మరణ కార్యక్రమం జరిగింది. జయలక్ష్మి చిత్రపటానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శరణాలయం నిర్వా హకురాలు సంధ్యారాణి డాక్టర్ అన్నే సూర్యాజీ రావు, డాక్టర్ ఆలూరి ప్రసాద్, డాక్టర్ గోలి రామ్మోహనరావు, నివమ్మగడ్డ దినకర్, అన్నే వివేకానంద, అట్లూరి బ్రదర్స్ తదితరులు నివాళులర్పించారు.

తవ్విన రోడ్డును పూడ్చండి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని శ్రీరంగపురం ఛానల్ ను నెల రోజుల క్రితం వరద నీరు తుంగభద్రలోకి వదిలేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు రోడ్డును తవ్వారు.

ఇప్పటికీ రోడ్డును పూడ్చకుండా వదిలివేయటంతో కాలనీవాసులు తమ పిల్లలు గుంతలో పడి ప్రాణాలుపోయే ప్రమాదం ఉందని గురువారం మీడియాకు తెలిపారు. అధికారులు స్పందించి తవ్విన రోడ్డును పూడ్చాలని కోరారు.

6న కెఎల్‌యులో ఇన్నోవేటివ్ కౌన్సిల్ సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

6వ తేదీన కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జరగనున్న ఇన్నోవేటివ్ భారత్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సదస్సు పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్ తాడేపల్లిలోని తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారని కెఎల్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ డైరెక్టర్ డాక్టర్ కె.నరసింహరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కెఎల్ డిజైన్ థింకింగ్ మరియు ఇన్నోవేషన్ విభాగం, సిఐఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్ ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, కేంద్ర నూతన ఆవిష్కరణల విద్యా విభాగ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీపన్ సాహూ, ఎఐసిటి అసిస్టెంట్ డైరెక్టర్ కె. సుబ్బారావు, ఎఐసిటి సలహాదారు డాక్టర్ రాఘబ్ దాష్, లు గౌరవ అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కెఎల్ డిజైనింగ్ థింకింగ్ ఆఫ్ ఇన్నోవేషన్ విభాగ అద్యాపకులు పాల్గొన్నారు.

వంతెనకు శాశ్వత నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

నిత్యం విపరీతమైన వాహ నాలతో రద్దీగా ఉన్న రేవేంద్ర పాడు వంతెనకు శాశ్వత నిర్మాణం చేపట్టా లని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహేష్ కోరారు. వాహనాలతో పాటు పాఠశాల పిల్లలు ఈ వంతెన మీద ప్రయాణిస్తుంటారని అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేసినప్పటికీ కనీసం మరమ్మత్తులు చేపట్టలేదని, గురువారం వంతెన పరిశీలించి తాత్కాలికంగా బొంగులతో గోడ పగిలి చోట అడ్డంకులు కట్టించారు. దీనివల్ల తాత్కాలికంగా భయం లేకుండా ప్రయాణం చేయవచ్చున్నారు. వంతెన శాశ్వత నిర్మాణం చేపట్టాలని కోరారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు. -1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె. -బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-01-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 551.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

Cell : 80088 12798

IN THE COURT OF THE IInd ADDL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
I.A.No.54/2023 in OS No:15/2018

Between:
Guntupalli Vara Prasad ....Petitioner/ Plaintiff
And
Nimmagadda Satyavani and Others .... Respondents/ Defendants

To,
R-6: Nimmagadda Chandra Sekhar, S/o.Venkatappaiah,
R-7: Nimmagadda Dilip, S/o. Venkatappaiah, both are R/o.Door No.12-455- 18/1,Neelima Nursery Road,Tadepalli Municipality, Guntur Dist.

పైనెంబరు దావాలోని ఐ.ఎ.నెం:54/2023ను దావాలోని 4వ ప్రతివాది మరణిచినందున ఆయన స్థానే వారసులుగా మిమ్ములను చేర్చమని దాఖలు చేసిన పిటీషన్‌లో 6&7 రెస్పాండెంట్స్ అయిన మీకు పైకోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:08-02-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం గం.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:08-02-2024

మన్నవ శ్రావణ్‌కుమార్,
పిటీషనరు/వాది తరఫు న్యాయవాది,
4/19 బ్రాడీపేట, గుంటూరు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 154/2021

బిట్వీన్ :
బత్తుల వెంకట్రామ్మ ....వాది
మరియు
ముక్కాల రత్తమ్మ ...ప్రతివాది

టు :
ముక్కాల రత్తమ్మ భర్త నాగిరెడ్డి, వయస్సు 65 సం॥లు, గృహిణి, కామేపల్లి గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా వేసియున్నారు. సదరు దావాలో కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని ఉండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనుటకు కోర్టువారు ది. 01-02-2024న వాయిదా వేసియున్నారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల సదరు దావాను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టువారి అనుమతితో

వాయిదాతేది : 01-02-2024

ఎ.సీతారామయ్య,
అడ్వకేటు, పిడుగురాళ్ళ

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
I.A.No.6/2021 in OS No:139 /2017

Between:
State Bank of India, RASMECCC & SARC, Kannavarithota,Guntur Rep.by its Manager and Another ... Petitioners/Plaintiffs
And
Koralla Naga Ramesh Gupta and Another. ..... Respondents/Defendants

To.
R-1: Koralla Naga Ramesh Gupta,S/o.K.V.S.Prakasa Rao Gupta,R/o.Flat No.G3, Block No.10,Rajiv Gruhakalpa,Adavitakkellapadu, Guntur.

పై నెంబరు దావాలో ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.25-01-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 25-01-2024

యల్.బాలకోటేశ్వరరావు,
పిటీషనర్స్/వాదులు తరఫు న్యాయవాది,
గుంటూరు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
OS No:545/2022

Between:
State Bank of India, SMEC, Guntur Rep.by its Chief Manager ...Plaintiff
And
Perikala George ... Defendant

To.
Perikala George,S/o.Asudas,R/o.#.7-6-637, 2nd line, Sanjeevaiah Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-01-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:29-01-2024

కె.వి.ఆర్.హెచ్. ప్రసాద్,
వాది తరపు న్యాయవాది, రవీంద్ర నగర్,
గుంటూరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం.71/2023

Between :
ఎనిమిరెడ్డి రామిరెడ్డి ....వాది
వర్సెస్
1) కాసు లింగారెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు

1) కాసు లింగారెడ్డి S/o కృష్ణారెడ్డి, వయస్సు 52 సం॥లు, వ్యవసాయము, నివాసము గంటావారి గొంది, కర్లకుంట పోస్టు, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా (సెల్.9849943391).
2) లింగా కోటేశ్వరరావు S/o వెంకటేశ్వర్లు, వయస్సు 45సం॥లు, వ్యవసాయము, మహాలక్ష్మి చెట్టు ఎదురు, కర్లకుంట పోస్టు, రొంపిచర్ల (మం), పల్నాడు జిల్లా (సెల్.7095386006)
3) లింగా హనుమంతరావు S/o పున్నయ్య, వయస్సు 45సం॥లు, వ్యవసాయము, పోలేరమ్మ గుడి దగ్గర, కర్లకుంట పోస్టు, రొంపిచర్ల మండలం (సెల్. 9666301849).
4) లింగా వీరయ్య S/o పున్నయ్య, వయస్సు 42 సం॥లు, వ్యవసాయము, పోలేరమ్మ గుడి దగ్గర, కర్లకుంట పోస్టు, రొంపిచర్ల మండలం.(సెల్. 6305613560)
5) గంగిరెడ్డి కోటమ్మ W/o రాములు, 55సం॥నీలంపాటి అమ్మవారి గుడి ప్రక్కన, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామము, రొంపిచర్ల మండలం (సెల్.8978348753)
6) ఈదురూరి అంజమ్మ W/o వెంకట కోటిరెడ్డి, 60సం॥లు, వ్యవసాయము, యస్.టి.డి. ఎదురు, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామము, రొంపిచర్ల మండలం (సెల్. 8978348753)
7) వట్టివేల్పుల కోటేశ్వరరావు S/o భూషయ్య, 50సం॥లు, యల్.ఐ.సి. ఏజెంటు, చల్లగుంట్ల గ్రామ శివారు భట్టి గ్రామము, నకరికల్లు మండలం.
8) అచ్చల శ్రీనివాసరెడ్డి S/o వెంకటరెడ్డి, 45సం॥లు, ఫైనాన్స్ వ్యాపారము, వాటర్ ట్యాంక్ ప్రక్కన, చల్లగుండ్ల గ్రామము, నకరికల్లు మండలం (సెల్. 9989030675).
9) షేక్ మీరావలి S/o సైదావలి, 35 సం॥లు, పంక్చర్ షాపు, వాటర్ ట్యాంక్ లైన్ ఎదురు, అడ్డరోడ్డు, చల్లగుండ్ల పోస్టు, నకరికల్లు మండలం (సెల్. 9502239911).
10) తాటిశెట్టి వెంకటేశ్వరరావు S/o కోటేశ్వరరావు, 50సం॥లు, టీ షాపు, చికెన్ షాపు దగ్గర, అడ్డరోడ్డు, చల్లగుండ్ల పోస్టు, నకరికల్లు మండలం (సెల్. 8897494034).
11) బైరెడ్డి సుబ్బారెడ్డి S/o పోలిరెడ్డి, 60 సం॥లు, వ్యవసాయము, చికెన్‌షాపు ప్రక్కన,అడ్డరోడ్డు, చల్లగుండ్ల పోస్టు, నకరికల్లు మండలం (సెల్. 7013728024)
12) ఖగ్గా వెంకట శివ S/o వెంకటేశ్వర్లు, 45 సం॥లు, వ్యవసాయము, కమ్యూనిటీ హాలు ప్రక్కన, చల్లగుండ్ల పోస్టు నకరికల్లు మండలం (సెల్. 7093652528)
13) సంగన పూర్ణచంద్రారెడ్డి S/o వెంకటరెడ్డి, 48సం॥లు, ఆయిల్ వ్యాపారము, ఆంజనేయస్వామి గుడి ప్రక్కన, మర్రిచెట్టుపాలెం, విప్పర్ల శివారు, రొంపిచర్ల మండలం (సెల్. 9959448290)
14) మూలె సీతమ్మ W/o వేమారెడ్డి, 70సం॥లు, వ్యవసాయము, దూదేకుల సాహెబ్‌బజారు చివర, కుంకలగుంట గ్రామము, నకరికల్లు మండలం (సెల్. 9652931652)
15) దూదేకుల రోశిరెడ్డి S/o వెంకటరెడ్డి, 65సం॥లు, రాములగుడి లైను, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామము, రొంపిచర్ల మండలం (సెల్. 8008433704)
16) పోట్లూరి చిన్నమ్మాయి W/o (లేటు) శ్రీనివాసరావు, 46సం॥లు, వ్యవసాయము మెయిన్ రోడ్డు ప్రక్కన, జానపాడు గ్రామము, పిడుగురాళ్ళ మండలం (సెల్. 9160072912).
17) తిరుధల తులసీరావు S/o పున్నయ్య, 48సం॥లు, వ్యవసాయము, మూలకమ్మోరు బజారు, కుంకలగుంట పోస్టు, నకరికల్లు మండలం.
18) చింతపల్లి చంద్రయ్య S/o తెలియదు, 72 సం॥లు, మూలకమ్మోరు బజారు, కుంకలగుంట పోస్టు, నకరికల్లు మండలం. (సెల్. 9989084558)
19) గోవతోటి ఆశీర్వాదం S/o తెలియదు, 65సం॥లు, వ్యవసాయము, కొత్తపల్లి గ్రామము, రొంపిచర్ల మండలం (సెల్. 9948960110)
20) బైరెడ్డి గుండమ్మ W/o వెంకటరెడ్డి, 58 సం॥లు, వ్యవసాయము, కొత్తపల్లి గ్రామము, రొంపిచర్ల మండలం (సెల్. 9000281664)
21) బాబునాయక్ S/o తెలియదు, 55సం॥లు, నివాసము చల్లగుండ్ల గ్రామము, నకరికల్లు మండలం, పల్నాడు జిల్లా. (సెల్. 9989533310)
22) పల్లా సుబ్బారెడ్డి S/o తెలియదు, 65సం॥లు, వ్యవసాయము & మ్యారేజ్ బ్రోకర్, అడ్డరోడ్డు, చల్లగుంట్ల పోస్టు, నకరికల్లు మండలం (సెల్. 9493933793)
23) పోతులూరి వీరభద్రారెడ్డి S/o వీరారెడ్డి, 60 సం॥లు, యల్.ఐ.సి. ఆఫీసు ప్రక్కన, రైల్వే స్టేషన్ ఎదురు, చీరాల టౌన్, బాపట్ల జిల్లా (సెల్. 9000453953)
24) వనిపెంట శ్రీకాంత్ రెడ్డి S/o కాశిరెడ్డి, 38సం॥లు, డోర్ నెం. 12-12-31/ఎ, ప్రకాష్‌నగర్, నరసరావుపేట టౌన్ (సెల్. 9705668966)
25) దాసరిపల్లి లక్ష్మిరెడ్డి S/o కృష్ణారెడ్డి, 33సం॥లు, డోర్ నెం. 60-12/686, పాత గుంటూరు, గుంటూరు (సెల్. 8427451334)

.... రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు దావాలోని పిటీషనరు తనను ఇన్సాల్‌వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపిన ప్రతివాదులు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది. 23-01-2024వ తేదీన ఉ॥10-30ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోగలరు. లేని యెడల పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది : 23-01-2024

యం.బాలసత్యనారాయణరెడ్డి,
పి. రవిశంకర్,
వాది తరుపు న్యాయవాదులు
అరండల్‌పేట, నరసరావుపేట.
సెల్. 7989317577,9000459359

నరసరావుపేట,
తేది.05-01-2024

ప్రోత్సహించాల్సింది పోయి.. చిన్నచూపు..

24 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

నరసరావుపేట

మాచర్ల

అమరావతి

నరసరావుపేట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని స్టేషన్ రోడ్డులో ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరాన్ని పారా లక్ష్మయ్య ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పారా లక్ష్మయ్య సందర్శించి సంఘీభావంగా మాట్లాడారు. అయ్యా కష్టపడి పని చేస్తున్నాం.. కష్టానికి తగిన వేతనాలు ఇవ్వండి అని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అంగన్వాడీలు అనేకసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్వాడీలకు ఆదివారాలు, పండుగ సెలవులు ఇవేమీ లేవని మాతా,శిశు, సంరక్షణకు సహజ ప్రసవాలకు మాతా శిశు మరణాల నివరణకు ఎంతో కబుషి చేస్తున్నారని కొనియాడారు. పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు ఇలా ప్రభుత్వపరంగా ఏ కార్యక్రమం చేపట్టిన అంగన్వాడీల సేవలు తప్పనిసరని, అటువంటి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్ర పోవటం సిగ్గుచేటని విమర్శించారు. అంగన్వాడీలు చేస్తున్న సేవలను గుర్తించి ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, ప్రభుత్వం స్పందించే వరకూ సమ్మెను కొనసాగించాలని, తామూ పూర్తిగా సహకరిస్తామని పిలుపునిచ్చారు. పాశ్చాత్య దేశాల్లో పనిని బట్టి వేతనాలు ఉంటాయని, మన దేశంలో మాత్రం ఎక్కువ పనికి తక్కువ వేతనం, తక్కువ పనికి ఎక్కువ వేతనం ఇస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పక్క రాష్ట్రాలతో పోల్చి మెరుగైన వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. విధుల్లో చేరకపోతే ప్రత్యామ్నాయ మార్గం చూస్తామంటూ బెదింరింపు ధోరణి సరికాదన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి, ఎఐటియుసి రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డా ఫ్లారిన్స్ మాట్లాడుతూ సమ్మె నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల బైటాయింపు చూసైనా ప్రభుత్వం మారుతుందని ఆశపడ్డామని, అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు నిర్బంధం ప్రయోగించారని, అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్రాలతో తొక్కించుకున్న అంగన్వాడీలు ఇలాంటి అక్రమ నిర్బంధాలకు అరెస్టులకు భయపడే పరిస్థితి లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు జారీ చేయడం దారుణమన్నారు. చర్చలు ఫలప్రదం కాంకుడా వ్యవహారించడం ద్వారా ప్రభుత్వం కొత్త సంస్కృతికి తెరతీసిందని విమర్శించారు. ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే గతంలో ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కెపి మెటిల్డాదేవి, నిర్మల, కవిత, విజయలక్ష్మి, మాధవి, కె.రాంబాబు, శోభారాణి, విజయలక్ష్మి, హసీనా, వి.వెంకట్, యు.రంగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

సమ్మె శిబిరాన్ని సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ సందర్శించి మాట్లాడారు. 24 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఆవేదన సిఎంకు వినపడడం లేదా? అని ప్రశ్నించారు. మరోపక్క ఐదో తేదీలోపు విధులకు హాజరు కాకపోతే తగిన చర్యలు తీసుకుంటావని బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. నాయకులు బి.సూరిబాబు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఈపూరు

ప్రజాశక్తి - వినుకొండ

సురేష్ మహల్ రోడ్‌లో అంగనవాడి సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిబిరాన్ని మున్సిపల్ కార్మికులు సందర్శించి మద్దతు తెలిపారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తున్న అగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె శిబిరం వద్దకు ఐఎఎస్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పారా లక్ష్మయ్య వచ్చి సంఘీభావంగా మాట్లాడారు. సమ్మెలో భాగం గా అంగన్వాడీలు... కళ్లుండి, చెవులుండి, నోరు ఒడీ ప్రభుత్వం అంగన్వాడీలకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నిస్తూ ప్రదర్శన చేశారు. సిఐటి యు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత రెడ్డి, ఎఐటియు, సిఐటియు, అంగన్వాడీ నాయకులు లక్ష్మీ ప్రసన్న, శారమ్మ, పి.ఉమా శంకరి, ప్రసూనాంబ, కృష్ణకుమారి, నిర్మల, శ్రీదేవి, జి.పద్మ, సుజాత, షహనాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద సమ్మె శిబిరం కొనసాగింది. సిఐటియు నాయకులు ఎం.దేవసహాయం మాట్లాడారు. ప్రభుత్వ బెదిరింపులకు దడవొద్దని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - మాచర్ల

అంబేద్కర్ సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని జనసేన, టిడిపి శ్రేణులతో కలిసి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించారు. పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలకు ఇచ్చే వేతనం కంటే చేసే పనిభారం ఎక్కువని, ఇది గుర్తించే చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు రెండుసార్లు వేతనాలు పెంచారని చెప్పారు. టిడిపి మేనిఫేస్టోలో అంగన్‌వాడీల సమస్యలను చేర్చుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి, జనసేన నాయకులు పి.ఆంజయ్య, కె.దుర్గారావు, ఎం.వాసు, జి.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, బి.రామాం జనేయులు, ఎన్.ప్రసాదు, బాదన్‌బాయ్, టి.శ్రీనివాసరావు ఉన్నారు. శిబిరంలో యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మీ, రుక్మిణి, జయలక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

సత్తెనపల్లి

క్రోసూరు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

సమ్మెలో భాగంగా గురువారం దీక్షలను సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ ప్రారంభించి మాట్లాడారు. నాడు పెద్దమ్మ, అక్కమ్మ, చెల్లెమ్మ అని ఆత్మీయంగా పిలిచిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అప్యాయత, అనురాగాలు ఏమయ్యా యని ప్రశ్నించారు. మహిళలు 24 రోజులుగా దీక్షలు చేస్తుంటే కనీసం మానవత్వం మరచి కఠినంగా వ్యవహరించటం దారుణమన్నారు. అనంతరం అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయం వద్ద బైటాయించారు. యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, అహల్య సెక్టార్ లీడర్లు ధనలక్ష్మి, దుర్గా, భవాని, జ్యోతి, చాముండేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులో సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ అధికారులు పంపించే మెసేజ్‌లకు ఆందోళన చెందొద్దని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

పోటీ కార్మికులను అడ్డుకుని బైటాయింపు

నరసరావుపేట

ప్రజాశక్తి - దాచేపల్లి

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో దాచేపల్లిలో అధికారులు గురువారం ఉదయం పోటీ కార్మికులను రంగంలోకి దించారు. వీరిని సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకుని రోడ్డుపై బైటాయించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సమ్మె కార్మికులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అధికారులు, పోలీసుల తీరును నిరసిస్తూ కార్మికులు పోలీస్‌స్టేషన్ వద్దా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు టి.శ్రీనివాసరావు కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుంటే అధికారులు మాత్రం పోటీ కార్మికులను తెచ్చి పుండుపై కారం చల్లినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమ్మె విచ్ఛిన్నపు చర్యలను సహించేది లేదని, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత కార్మికులు, నాయకులను పోలీసులు విడుదల చేశారు. సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

తమ సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే అనుచరులే ధ్వంసం చేశారని మున్సిపల్ కార్మికులు మండిపడ్డారు. దుండగులను అరెస్టు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ మేరకు సమ్మె శిబిరం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేసి ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ బెదిరించడం, రెచ్చగొట్టడంతోపాటు శిబిరాన్నీ ధ్వంసం చేశారని మండిపడ్డారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్, పట్టణ అధ్యక్షులు టి.మల్లయ్య, కార్యదర్శి డి.యోహాను కార్మికులు జయరాజు, నవీన్, శేఖర్, దీనమ్మ, సాల్మన్, జీవరత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో సమ్మె శిబిరం కొనసాగుతోంది. దాచేపల్లిలో పోటీ కార్మికులను అడ్డుకున్నందుకు సమ్మె కార్మికులను, సిఐటియు నాయకులను అరెస్టు చేయడంపై నిరసన తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయక సేవలు చేస్తే ఈ ప్రభుత్వాన్ని కనికరం కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, కార్మికులు కె.సీతారామయ్య, కె.కొండలు, ఎ.రామారావు, ఎన్.సురేష్, బి.వెంకటేశ్వర్లు, టి.శ్యాంకోటి, పద్మ, వీరమ్మ, సుజాత, అనంతలక్ష్మి, జయేంద్ర, వెంకటమ్మ పాల్గొన్నారు.

సమ్మెలోకి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ఇదిలా ఉండగా తామూ సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నట్లు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ప్రకటించారు. ఈ మేరకు నోటీసును కమిషనర్ ఎ.వెంకటేశ్వరరావుకు గురువారం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, రాజు, షేక్ సుభాని, రమేష్, కొక్కెర శ్రీను, ఎస్కె హుస్సేన్, తిరుపతిరావు, సురేష్, వెంకయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. వీరికి మద్దతుగా ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యలయం వద్ద నుండి శివయ్య స్తూపం పల్నాడు రోడ్డు, లాయర్ స్ట్రీట్, నరసరావుపేట రోడ్డు మీదగా పలు ప్రదర్శన సాగింది. నాయకులు ఎ.మారుతి వరప్రసాద్, బి.శ్రీనివాసరావు, బి.చిన్న, ఆర్.వందనం, ఎస్.అబ్రహం రాజు, పి.ఏసు, ఆర్.ఏసుపాదం, శ్రీను, సాయి, గురువమ్మ, నాగరాణి, దేవమ్మ, రాహేలమ్మ, జాను, పాల్గొన్నారు.

మాచర్ల

పిడుగురాళ్ల

సత్తెనపల్లి

ప్రజాశక్తి - మాచర్ల

పారిశుధ్య కార్మికులకు టిడిపి అండగా పూర్తిగా ఉంటుందని ఆ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన టిడిపి, జనసేన నాయకులతో కలిసి గురువారం సందర్శించారు. కార్మికులకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిస్తే పారిశుధ్య కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణం కూడా చేస్తామన్నారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి, జనసేన నాయకులు పి.ఆంజయ్య, కె.దుర్గారావు, ఎం.వాసు, జి.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, రామాంజనేయులు, ఎన్.ప్రసాదు, బాదన్‌బాయ్ ఉన్నారు. సిపిఐ నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, బాబురావు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. యూనియన్ నాయకులు కె.రమణ, అనసూయ, బి.చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, డి.రమణ, ఇస్సాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, డి.వెంకటేశ్వర్లు, అబ్రహం లింకన్, కోటేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలో మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేపట్టారు. సిఐటియు నాయకులు జె.రాజకుమార్, చంద్రకళ, పెదవెంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పోరాటానికి విశాల మద్దతు

ప్రజాశక్తి-తాడేపల్లి,మంగళగిరి

పేదల పిల్లలను బడికి రప్పించి, అన్ని రకాల సేవలు చేస్తున్న అంగన్‌వాడీల సేవలు అభినందనీయమని, వారి కోర్కెలు న్యాయసమ్మతమైనవనిమాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు. గురువారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న అంగన్‌వాడీ దీక్షా శిబిరాన్ని, మంగళగిరిలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు లేకుండా వ్యవస్థ నడవదని చెప్పారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించి అయినా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే ఈ ప్రభుత్వం తగిన ఫలితం అనుభవిస్తుందని హెచ్చరించారు. జైళ్లకు వెళ్లినా, అరెస్టులు చేసినా వెనక్కి తగ్గకుండా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకుని అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.తాడేపల్లిలో సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, కొట్టె కరుణాకరరావు, రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, ఎస్‌కె ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. మంగళగిరిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యారావు, నాయకులు వేముల దుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పజాశక్తి - తుళ్లూరు, తాడికొండ :అంగన్వాడీ ల న్యాయమైన సమస్యల పరిష్కారంలో నాన్చుడు ధోరణి అవలంభించడం ప్రభుత్వానికే నష్టమని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.బెదిరింపు చర్యలు మానుకొని సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని కోరారు. రాజధాని ప్రాంతం తుళ్లూరు లోని బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సమ్మె శిబిరం వద్ద, తాడికొండ సమ్మె శిబిరాన్ని గురువారం రామారావు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు దొంగల మాదిరిగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనడం,ప్రమోషన్‌లు నిలిపివేస్తామని బెదిరించడం, ప్రజాప్రనిధులు అవాకులు చెవాకులు మాట్లాడటం మాని సమస్యల పరిష్కారం దిశగా చర్యలకు ఉపక్రమించాలని అన్నారు. ఎన్ని రోజులైనా సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ లు విజయం సాధిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు నాయకులు గాంధీ మోహన్ రావు, పేరం బాబురావు పాల్గొన్నారు.తాడికొండలో సిఐటియు మండల నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

దుగ్గిరాల : దుగ్గిరాలలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు సిఐటియూ మండల ఉపాధ్యక్షులు జట్టి బాలరాజు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి, పెదకాకాని రూరల్ :పెదకాకానిలో అంగన్వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి-గుంటూరు: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె గురువారం నాటికి 24 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరం వద్ద ఆవుకు వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి ఇచ్చినా, మూగ జీవాలకు విన్నవించినా మా పరిస్థితి ఒకేలా ఉందని తెలిపే విధంగా నిరసన వ్యక్తం చేశారు.యూనియన్ నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన సభలో ఐద్వా నగర కార్యదర్శి కళ్యాణి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు పద్మ సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపి ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పి.దీప్తి మనోజ, నగర అధ్యక్షురాలు చిన్న వెంకాయమ్మ తదితరులు ప్రసంగించారు.

మంగళగిరిలో మాట్లాడుతున్న పి మధు

తాడికొండలో మాట్లాడుతున్న పాశం రామారావు

కొల్లిపరలో

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక వైయస్సార్ కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల ఎస్‌ఎంఎస్ శిబిరానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వై నేతాజీ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తమ న్యాయమైన కోర్కెలు సాధన కోసం చేస్తున్న పోరాటాలను ప్రభుత్వం విశాల దృక్పథంతో అర్థం చేసుకోవాలన్నారు. అంగన్వాడీలపై వ్యతిరేకంగా ప్రచారం చేయడం, వారిని నిర్బంధించడం ప్రభుత్వానికి సరికాదన్నారు. అర్ధ రాత్రి సిఐటియు నాయకులు ఇళ్లకు పోలీసులు వెళ్లి వారిని స్టేషనుకు తరలించడాన్ని ఖండించారు. ప్రభుత్వ మొండివైఖరిని విడనాడి అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎవిఎన్ కుమారి, పి పావని అనూరాధ హసీనా బేగం, నళిని, జయలక్ష్మి, సీత, రంగపుష్ప సిఐటియు నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు.

తెనాలిలో మాట్లాడుతున్న వై నేతాజీ

పెదనందిపాడులో

ప్రజాశక్తి-కొల్లిపర :అంగన్వాడీ టీచర్లు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెగురువారం 23వ రోజుకు చేరుతుంది కనీస వేతనం గ్రాడ్యుటి అమలయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అల్టిమేట్ జారీ చేయడం ప్రభుత్వానికి తగదని యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ ఆదిలక్ష్మి స్వర్ణలత మధులత వి ఇమానిఅంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : మండల కేంద్రాలయన పెదనందిపాడు, కాకుమానులలో తమ న్యాయమైన కోరికల పరిశీలించాలని అంగనవాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి 24వ రోజుకు చేరుకున్నది. పెదనందిపాడులో చేస్తున్న సమ్మెకు అంగన్వాడి మండల సంఘ అధ్యక్ష కార్యదర్శులు శివ పార్వతి, శ్రీదేవి కాకుమాను చేస్తున్న సమ్మెకు అధ్యక్షులు వాసవి కార్యదర్శి శశికళ నాయకత్వం వహించగా సమ్మెను ఉద్దేశించి సిఐటియు నాయకులు కందుల శ్రీనివాసరావు ప్రసంగించారు.

ఫిరంగిపురంలో

దుగ్గిరాలలో

బంద్ దాక తీసుకురావొద్దు : సిపిఎం నేత మధు

గుంటూరులో ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ కార్మికుల సమస్యను తొందరగా పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచిదని, సమస్యను బంద్ దాకా తీసుకురానివ్వద్దని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు సూచించారు. ఇప్పటిదాకా కార్మికులు చేస్తున్న పోరాటం అభినందనీయమని, విజయం తథ్యమని అన్నారు. గురువారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత సభలో తమ డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోరాటాల వల్లే హక్కులు సాధించుకుంటామని చెప్పారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించాలన్నారు. కార్మికుల కాళ్లు కడగటం కాదని, బతకడానికి సరిపడా జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని 60 నెలలు దాటినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచడంతో పాటు ఇళ్లస్థలాలు, ఇళ్లు నిర్మించి కాలనీలు ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యారావు మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వమనడం నేరమా అని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజల మద్దతు ఉందని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రవి, కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, ఎ.శౌరిబర్తులం, కె.వెంగమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో

ప్రజాశక్తి-గుంటూరు :మున్సిపల్ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు గుంటూరు నగర ప్రజలు మద్దతు ఇవ్వాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు.10వ రోజు మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి జిన్నా టవర్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూనేపల్లి శ్రీనివాసరావు, పాశం పూర్ణచంద్రరావు, కారసాల శౌరమ్మ, సామ్రాజ్యం, పోలేశ్వరమ్మ, రాయని కుమారమ్మ, రాం భాయి, రామకోటమ్మ, కాటంరాజు, కుంభా శివయ్య, జి.శ్రీనివాసరావు, కె.మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని ఎన్జీరంగా విగ్రహం వద్ద గురువారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సిఐటియు మండల అధ్యక్షులు నిమ్మకురి రమేష్ మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి-తెనాలి :తెనాలిలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి పురవేదిక, గంగానమ్మ గుడి రోడ్డు, బెల్లపుకొట్లు బజార్ మీదుగా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి ఎం నాగరాజు, ఎ మణికంఠ, మాల కొండయ్య, సిహెచ్ అంజి, జంగం రాజు, నేల వెంకటేశ్వర్లు, తుపాక లక్ష్మయ్య, రాచూరి వెంకటేశ్వర్లు, బొద్దులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు మున్సిపల్ సమ్మెను కొనసాగిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు అన్నారు. ఎర్రబాలెంలో కార్మికులకు మద్దతు తెలిపి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఫలితంగా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరుగుతుందని, ఈ సమ్మె వలన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం రవి కార్యదర్శి టి బాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓ రామారావు టి ఆదిలక్ష్మి కె కోటేశ్వరి ఎన్ దివ్య సునీత కె లక్ష్మణ్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం సమ్మె శిబిరంలో మద్దతు తెలుపుతున ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ రోడ్డు, మెయిన్ బజార్, చిన్న పంజా వీధి, గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్యు, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సర్వే ఉద్యోగుల సంఘం కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సర్వేయర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మాచర్ల

సర్వేయర్ల సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎపి సర్వే ఉద్యోగుల సంఘం, మాచర్ల తాలూకా యూనిట్ కేలం డర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ భూ వివాదలలో వచ్చే సమస్యలను పరి ష్కరిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జింకల ఆదినారాయణ, తాలూకా అధ్యక్షులు వడితే ముని, కార్యదర్శి కె.ఏసురాజు, నాయకులు హరినాయక్, కసిన్యనాయక్, కోశాధికారి నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎఎన్‌యు క్రికెట్ జట్టుకు 'ధనలక్ష్మి' విద్యార్థి

ప్రజాశక్తి-ఈపూరు

యామర్తి శ్రీనివాస్

ఎఎన్‌యు క్రికెట్ జట్టుకు మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి యామర్తి శ్రీనివాస్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చుండు డాక్టర్ వెంకట్రావు గురు వారం తెలిపారు.ఈ నెల 3వ తేదీన ఎఎన్‌యులో వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఆ జట్టులో స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భగా శ్రీనివాస్‌ను కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్,కె వంశీ చైతన్య, ఎం. దాసు అభినందించారు.

'మితిమీరుతున్న వైసిపి ఇన్‌ఛార్జ్‌ల అరాచకాలు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అడ్డదారుల్లో అధికార దర్పం ప్రదర్శిస్తున్న వైసిపి నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల అరాచకాలు రోజు రోజుకూ పెచ్చుమీరు తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొద్దిరోజులుగా అనేక నియోజకవర్గాల్లో వైసిపి సమన్వయకర్తల కేంద్రంగా చోటుచేసుకున్న పరి ణామాలపై ఆయన నిప్పులు చెరిగారు. వాళ్ల ఏ హెూదా, ఏ అధికారంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహిస్తు న్నారు? కీలక సమావేశాలకెలా హాజరవుతున్నారు? అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభాలు, చివ రకు సంక్షేమ పథకాల పంపిణీలోనూ వైకాపా వైసిపి సమన్వయకర్తల హవానే కనిపిస్తుండడానికి సమాధానం ఎవరని ప్రశ్నించారు. కొన్ని రోజులగా అంగన్‌వాడీలు ఆం దోళనలు చేస్తుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐదేళ్ల పాలనలో అంధకారమే: టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి ఐదేళ్ల పాలనలో ఉద్యోగ,కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలతో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెబుతున్నారన్నారు.

పెంచిన పింఛన్‌ల పంపిణీ

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో అవ్వాతాతలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో నూతనంగా పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ భారతదేశంలోనే అత్యధిక పెన్షన్స్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. కార్యక్రమంలో నాయకులు తాడి వెంకటేశ్వరరెడ్డి, బూడిద శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి : ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్ పెంచిన పెన్షన్లతో ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా రూ.3 వేలకు పెంచిన పెన్షన్లను అమరావతిలో పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే, పెరిగిన పెన్ష న్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమరావతి మండలంలో 2019 నాటికి 7780 మందికి రూ.77.8 లక్షలు మాత్రమే వచ్చేవని.. ఇప్పుడు 10296 మందికి రూ.3.07 కోట్లు అందుతున్నాయన్నారు. అమరావతి గ్రామంలో 2019లో 1084 మందికి కేవలం రరూ.10.84 లక్షలు మాత్రమే పెన్షన్లు అందేవని.. ఇప్పుడు 1562 మందికి రూ.49.26 లక్షలు అందుతున్నాయన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల : నాదెండ్ల మండలంలో పెన్షన్ కానుక పంపిణీలో వైసిపి నియోజకవర్గ సమ న్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొ న్నారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యా లయంలో పెన్షన్ల పంపిణీ జరిగింది. మల్లెల రాజేష్ నాయుడు మాట్లా డుతూ మండలంలో 9,800 మందికి 2 కోట్ల 44 లక్షలు ప్రతినెల పింఛన్ల కింద ఇవ్వడం జరుగుతోందన్నారు. మండలంలో కొత్తగా 170 పెన్షన్లు మంజూరైనట్లు చెప్పారు. ఎంపీపీ తల తోటి రాణి, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట మున్సిపాల్ కార్యా లయంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వ యకర్త మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి నెలా 11,424 మందికి రూ.3.45 కోట్లు, మండలంలో 8,568 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. పట్ట ణంలో 150 మందికి కొత్త పెన్షన్లు మంజూ రైనట్లు చెప్పారు. మునిసిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎంపిడిఒ, మునిసిపల్ అధికారులు, ఎంపిపి దేవినేని శంకరరావు, జడ్పిటిసి కోడె సుధారాణి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పట్టణ మాజీ అధ్యక్షులు ఎవిఎం సుభాని పాల్గొన్నారు.



మాచర్ల

అమరావతి

నాదెండ్ల

మృతుని కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ట్రాలీ వాహనం ఢీకొని బుధవారం మృతి చెందిన మన్సూర్ వలి కుటుంబ సభ్యులు మృతుడి కుటుంబా నికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం గుంటూరు జిజిహెచ్‌లో పోస్టుమార్టం పూర్తయి న తర్వాత మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహంతో ఉన్న వాహనంతో పాటు మృతుని కుటుంబ సభ్యులు,బంధువులు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్ దగ్గర నిలిపారు. స్టేషన్ ఎదురు రోడులో న్యాయం చేయాలని కోరుతూ భైటాయించారు. దీంతో,పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు నిలిచి పోయాయి. ఈ క్రమంలో డిఎస్పీ ఆదినారాయణ అక్కడకు చేరుకుని మృతుని కుటుంబ సభ్యులకు మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినలేదు. రెండు గంటలకు పైగా రోడ్డు పై భైటాయించారు. ఎట్టకేలకు ప్రమాదానికి కారణమైన వాహన యాజమానిని పోలీసులు పిలిపించి ఇరువర్గాల ఒప్పందం మేరకు మృతుని కుటుంబ సభ్యుల ఆందోళనను విరమించారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-అమరావతి : అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు అమరావతి మండల కార్యదర్శి బి సూరిబాబు గురువారం సాయంత్రం వినతిని అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీల సమస్యలు తెలియజేయవలసిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతు అంగన్వాడీల సమస్యలపై సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ వర్కర్స్‌ను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్‌ను ప్రభుత్వం, యాజమాన్యం గాలికి వదిలేసిందని ఎపిఎస్‌ఆర్‌టిసి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) కమిటి రాష్ట్ర కన్వీనర్ వి.తులసిరాం అన్నారు. గురువారం స్థానిక ఆర్‌టిసి డిపోలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ ను కలిసి వారితో అనేక సమస్యలపై మాట్లాడారు. తులసిరాం మాట్లాడుతూ కార్మికులతో పనిచేయించుకునే విష యంలో పెడుతున్న శ్రద్ధ వారి హక్కులు, చట్టాల అమలులో ఆర్టీసీ యాజమాన్యం గాని, కాంట్రాక్టర్లు గాని చూపడం లేదని, సవరించిన వేతనాలు డిపో యూనిట్ల కాం ట్రాక్టర్లు ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. అన్‌స్కిల్డ్ వర్కర్లకు రూ.11, 356, ఈ సెమీ స్కి ల్ వర్కర్లకు రూ.13,415, స్కిల్ వర్కర్లకు రూ.16,450, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.12,385 ఇవ్వాలని నోటిఫికేషన్ ఉన్నా అవి ఎక్కడ అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. ఈ నిబంధన ఏ డిపోలకు అమలు కావడం లేదని చెప్పారు. కాం ట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు, అద్దె బస్సు డ్రైవర్లకు ఆర్టీసీ బస్సుల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లకు కనీస పిఎఫ్, ఈఎస్ఐ వారాంతపు సెలవులు, పబ్లిక్ హాలిడేస్ వర్తింప చేయడం లేదని, గుర్తింపుకార్డులు కూడా ఇవ్వడం లేదని, విధుల్లో మరణించిన కార్మికుల కుటుం బాలకు నష్టపరిహారం అందించడం లేదన్నారు. సిఐటియు సంఘం ఉన్నచోట కార్మి కులు పోరాడి కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించుకో గలిగారన్నారు. నిత్య వసర ధరలు ఇంటి అద్దె, విద్య వైద్యం, కరెంటు ఖర్చులు భారీగా పెరిగా యని వారికి వ చ్చే జీతాలు తక్కువని అవి కూడా ప్ర తి నెల 10వ తారీకు లోపు ఇవ్వటం లేదని, కొన్ని డిపోల్లో మూడు,నాలు గు నెలలకు ఒకసారి చెల్లించటం దా రుణ మైన విషయం, కార్మి కుల దగ్గర ఉండాల్సిన బాంకు పుస్తకాలు, ఎటిం కార్డులు కాంట్రాక్టర్ల దగ్గర ఎందుకు ఉటంన్నాయి అని అన్నారు.రెగ్యు లర్ కార్మికుల కన్నా ఎక్కువ పని చే యించు కుంటున్నారని కాబట్టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు అమలు కావలసిన హక్కులు చట్టాల విషయంలో ఆర్టీసీ యాజమాన్యం శ్రద్ధ చూపటం లేద న్నారు ఇప్పటికైనా ఇతర డిపార్ట్మెంట్లలో పెరిగిన విధంగా ఆర్టీసీలో కూడా కార్మి కులకు జీతాలు పెరగాలని పిఎఫ్ ఈఎస్ఐ సెలవులు అమలు కావాలని తదితర డిమాండ్ల సాధనకై ఐక్యంగా కదలాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. అనంత రం పలు సమస్యల పరిష్కరం కోసం డిపో మేనేజర్ ఎస్. రాంబాబుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. దానికి ఆయన సాను కూలంగా స్పందించి డిపో స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిస్కరిస్తానని, మిగిలిన సమస్యలను ఉన్నతాధికారులతో, కాం ట్రాక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పా రన్నారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పెరుబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్టిసి డిపో మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న చిత్రం

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాలోత్సవాలతో విద్యార్థ ప్రతిభ వెలుగులోకి

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక విషయం శక్తియుక్తులు దాగి ఉంటాయని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి బాలోత్సవాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పెనుమాక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రశేఖరరావు తెలిపారు. ఇటీవల మంగళగిరి డాన్‌బాస్కో హైస్కూల్లో ఎంటిఎంసి బాలోత్సవంలో తమ పాఠశాల నుంచి వివిధ పోటీల్లో పాల్గొని ఎనిమిది విభాగాల్లో బహుమతులు పొందిన విద్యార్థులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుభాని, కోఆప్షన్ సభ్యులు నాని, ఉపాధ్యాయులు సిహెచ్.రాధాకృష్ణ, ఆర్.సత్యనారాయణరాజు, శ్రీనివాసరావు, బి.రమేష్, శ్రీదేవి, లలితకుమారి పాల్గొన్నారు.

వైద్యం కోసం సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి :ఉండవల్లి సెంటర్‌లో ఇస్త్రీ బండి నిర్వహించే లింగాల దురా ప్రసాద్ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుంది. వైద్యం చేయించుకునే పరిస్థితి లేదని తెలిసిన మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ వెంటనే స్పందించి వైద్యా నికి అయ్యే ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో డి.జ్యోతిబసు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో గంజి చిరంజీవి, మురుగుడు హనుమంతరావుకు సన్మానం

లబ్దిదారులకు పెన్షన్ ఇస్తున్న మేయర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-గుంటూరు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం 3 వేలకు పెంచిన పెన్షన్‌ను అర్హులైన 20వ డివిజన్ ప్రజలకు మేయర్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. 2024 జనవరి 24 నుండి పెన్షన్ రూ.3వేలకు పెంచి అందచేస్తున్నట్లు చెప్పారు. జగన్మోహన్ రెడ్డినే మళ్లీ అఖండ మెజారిటీతో గెలిపించి మళ్లీ సిఎంను చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో 20 డివిజన్ వైసిపి అధ్యక్షులు కంతేటి శ్యాంశేఖర్, ఖాజా మొహిద్దీన్, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత అధికారుల కన్నా రాజకీయ నాయకులకే ఎక్కువగా ఉన్నదని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో గురువారం వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురు గుడు హనుమంతరావుతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ డి సంతోష రూపవాణి జడ్పిటిసి మేకతోటి అరుణ యార్డు చైర్మన్ షేక్ బాజీ ఎంపీడీవో డి వీరయ్య తాసిల్దార్ కే మల్లేశ్వరి వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు. అనంతరం గంజి చిరంజీవి మురుగుడు హనుమంతరావు లను శాలువతో సత్కరిం చారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం తాడేపల్లి శు భమస్తు కల్యాణ మండపంలో జరిగింది. ఈ నెల నుంచి రూ.3 వేలు పింఛను అందిస్తున్నట్లు ఎంటిఎంసి కమిషనర్ నిర్మల్‌కుమార్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి, తాడేపల్లి మాజీ వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ ఎం.భాగ్యలక్ష్మి, డి.విజయశ్రీ, యు.కల్యాణ్, కృష్ణారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దానిలో భాగంగానే వైఎస్సార్ పెన్షన్ కానుక అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జనవరి నుండి సామాజిక భద్రత పెన్షన్లు రూ.2750 నుంచి రూ.3వేలకు పెంచిన నేపథ్యంలో పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా మంజూరైన 177 పెన్షన్లతో కలిపి పట్టణంలో పింఛన్దారుల సంఖ్య15,759కు చేరిందన్నారు కార్యక్రమంలో చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ ఎం జస్వంతరావు, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలుపుతున్న రోటరీ క్లబ్ బృందం

భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-తెనాలి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలకు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంఘీభావం తెలిపింది. స్థానిక కోర్టు భవనాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో న్యాయ వాదులకు మద్దతుగా ఆ బృందం బైఠాయించింది. క్లబ్ అధ్యక్షులు పావులూరి రాంబాబు, అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళి మాట్లాడుతూ భూ హక్కు చట్టంపై ప్రభుత్వం తెచ్చిన యాక్ట్ 27/23, జీవో నెంబర్ 512 అత్యంత ప్రమాదకరమైనవని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ చట్టాన్ని కోర్టు పరిధిలో నుండి రెవిన్యూ పరిధిలో తీసుకెళ్లి యాజమానికి హక్కు లేకుండా చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ జీ వో ప్రకారం యజమానికి భూమిపై హక్కు లేకుండా రెవెన్యూ అధికారి ఇష్ట ప్రకారం వారసత్వం ఇవ్వటాన్ని నిరసిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వర రావు, కోశాధికారి కోగంటి జగదీశ్వరమ్మ, ఈదర వెంకట పూర్ణ చంద్, గుత్తా వెంకటరత్నం, గుమ్మడి ప్రసాద్ ఈదర శ్రీనివాసరావు, దేవయజ్ఞం మురళీకష్ణ, మల్లాది అర్జున్, కాకుమాను ఉపేంద్ర, జాన్ కీట్స్, ఆలపాటి కిరణ్ పాల్గొన్నారు.

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

చెంచుపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చెంచుపేట వార్డు సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, డాక్టర్ వి మహిత, డాక్టర్ బి భవితసాయి, డాక్టర్ టి.వినీల్ పాల్గొని వైద్య సేవలు అందించారు. జనరల్ ఓపి 16, గైనకాలజి ఓపి 27, జనరల్ మెడిసిన్ ఒపి105, ఆప్తో మెట్రీషియన్ ఓపి 93గా నమోదయింది. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాతాటి అనిల్, వైద్య సిబ్బంది జంగం శ్యామ్, ఎ బాలచంద్రమౌళి, మల్లేశ్వరరావు, నవీద్, సచివాలయ అడ్మిన్ పి. సందీప్, హెల్త్ విజిటర్ డి విజయకుమారి, పి వెంకటేశ్వరమ్మ, ఏ యన్ యంలు, ఆషా కార్యకర్తలు, వాలంటీర్స్ సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయానికి ఉపసర్పంచ్ వితరణ

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని డోకిపర్రులో ఇటీవల నూతన సచివాలయాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు అనేక రకాల పనుల మీద సచివాలయానికి వచ్చి వెళుతూ ఉంటార. ఈక్రమంలో సచివాలయ సిబ్బందికి కూడా ఉపయోగపడే విధంగా గ్రామ ఉపసర్పంచ్ షేక్ జానీ భాష రూ 10 వేలతో మంచినీటి ప్యూరిఫైయర్ ఫ్రిడ్జ్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యులు కందుల సిద్దయ్య, గ్రామ సర్పంచ్ కొండే పోగు సామ్రాజ్యం, పంచాయతీ సెక్రెటరీ బందెల రమేష్, ఎంపీ యూపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఉడతా ప్రభాకర్, పలువురు గ్రామ వాలంటీర్లు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెలూన్ చైర్లు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం 24వ వార్డు లో నాయీబ్రాహ్మణ సోదరులు తెంపల్లి వెంకటేశ్వరరావు, గోవాడ రవీంద్ర,పొదిలి నాగరాజు, మున్నంగి నవీన్లకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో సెలూన్ కుర్చీల పంపిణీ కార్యక్రమం గురువారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర బీసీ సాధికార సమితి (నాయి బ్రాహ్మణ) కమిటీ సభ్యులు మున్నంగి శివ శేషగిరిరావు,లక్ష్మి నరసింహ గోల్డుస్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు, రాష్ట్ర టీడీపీ క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, ఆకునూరు ఉమా మహేశ్వరరావు, వల్లూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జమీయత్ ఉలేమా అంజుమన్ కార్యాలయ సందర్శన

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి అంజుమన్ యి హిమతుల్ ఇస్లాం కార్యాలయానికి ఇరు తెలుగు రాష్ట్రాల జమియత్ ఉలేమా ఎ హింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హఫీజ్ పీర్ ఖలిక్ అహ్మద్ సాభిర్ సందర్శించారు. హఫీజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాభిర్ని ఇస్లామిక్ ఫ్రంట్ పార్టీ కన్వీనర్ అంజుమన్ యి హిమతుల్ ఇస్లాం అధ్యక్షులు షేక్ అక్రం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజుమన్ యి హిమాయతుల్ ఇస్లాం చేపడుతున్నటువంటి సేవ కార్యక్ర మాలు తెలుగు రాష్ట్రల్లో సేవభావాన్ని పెంపోంది స్తున్నాయని అభివర్ణిస్తూ ముస్లిం మైనారిటీ సమాజానికి ఏంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షబ్లీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్, ఇస్లామిక్ ఫ్రంట్ పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ధూళిపాళ్ల పరామర్శ

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

మండలం పరిధిలోని నంబూరు గ్రామం ముస్లిం పాలెం చెందిన టిడిని సీనియర్ కార్యకర్త షేక్ సలాం తల్లి మరణించిన విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆమె మృత దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ముస్లిం పాలెంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు సయ్యద్ కరీముల్లా తల్లి దండ్రులు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ధూళిపాళ్ల పరామర్శించారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, రిక్షా అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ :ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో తెలుగుదేశం తాడేపల్లి మండల కార్యాలయం వద్ద చిరు వ్యాపారులకు రెండు తోపుడు బండ్లు, మూడు చక్రాల రిక్షా బండిని తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు లబ్ధిదారులైన అమ్మిశెట్టి కోటేశ్వరరావు, నల్లపు బుజ్జి, తోట కోటేశ్వరరావు లకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో అద్దె బండ్లపై వ్యాపారం చేసుకునే, చిరు వ్యాపారులకు చేయూత నిచ్చేందుకు తోపుడు బండ్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, తెలుగు రైతు నాయకులు కోలంటి మహేష్, క్రిస్టియన్ సెల్ నాయకులు కోలంటీ మాణిక్యాలరావు, కాజా భరత్, మారుమాక రాజేష్, మిర్యాల పవన్, మారుమాక సామేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టులో సమీపంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి మూడో రోజు చేరాయి. దీక్షలో న్యాయ వాదులు ఎస్ బాలశౌరి, ఎన్ డానియల్, కాంతారావు, జాషువా పాల్గొన్నారు. పలువురు న్యాయవాదులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

జిల్లా చర్మకార సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 'అద్దేపల్లి'

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తెనాలి రోడ్డులోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద గుంటూరు జిల్లా చర్మకార సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుగ్గిరాల మండలం మంచికలపూడికి చెందిన అద్దేపల్లి కృష్ణాను నియ మిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు గురువారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. గతంలో ఆయన దుగ్గిరాల అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం క్రిష్టాఫర్ మాట్లాడుతూ జిల్లాలోని చర్మకారులు, డప్పు కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆలపాటి పెళ్లి కానుక బహూకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలం కొలకలూరు పంచాయతీ ఖాజీపేట గ్రామస్తులు అంబటి నారాయణ, సుమలత దంపతుల కుమార్తె నందిని వివాహ సందర్భంగా గురువారం ఆమెకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పంపిన పెళ్లి కానుకగా మంగళ సూత్రాన్ని అందజేశారు. స్థానిక పార్టీ నేతలు వధువుకు చీర, సారే కూడా అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతు 2023 జూన్ నెలలో ప్రారంభమైన పెళ్లికానుక పార్టీలకు అతీతంగా ఆలపాటి పెళ్లికానుక అందజేస్తున్నారని తెలిపారు.

వ్యవసాయ సంక్షోభంపై రేపు రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో ఈనెల 6,7 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేటలోని కొరటాల సత్యనారాయణ మీటింగ్ హాల్లో ' వ్యవసాయ సంక్షోభం - వ్యవసాయ కార్మికులపై ప్రభావం- భూసమస్య- దాని ప్రాధాన్యత' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో ఆలిండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ అఖిల భారత అధ్యక్షులు ఎ.విజయరాఘవన్, అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్, ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా కన్వీనర్ వి.శివనాగరాణి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు రైతులు కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

జాతీయ సదస్సులో ఎన్నారై విద్యార్థులకు అవార్డులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విశాఖపట్నం నగరంలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో ఎన్నారై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవార్డులు లభించినట్లు అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు గురువారం తెలిపారు. 7మంది వివిధ కాంపిటేషన్స్ లలో అవార్డులు అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లలో విద్యార్థులు ఆక్టివ్ గా పాల్గొనాలని, అందుకు మేనేజ్మెంట్ సహకారం ఉంటుందని వివరించారు. కాన్ఫరెన్స్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేయర్ తదితరులు

ప్రజాశక్తి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు గురువారం సంపత్ నగర్ లోని మేయర్ క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ప్రజాశక్తి పాఠకు లకు, సిబ్బందికి నూతన సంవత్స రం శు భాకా ంక్షలు తెలి పారు. కార్యక్రమంలో ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ఎవిడి.శర్మ, ఇన్‌చార్జి కానాల సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర కాలండర్‌ను మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా అధ్యక్షులు మనికంఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య, అసోసియేషన్ సభ్యులు మహేష్, రమేష్, ఖాజా, రాంబాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డిజైన్ థింకింగ్‌పై మలినేనిలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం ఐడియా ల్యాబ్స్ ఆధ్వర్యంలో డిజైన్ థింకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలినేని విద్యా సంస్థల అధినేత పెరుమాళ్ళు, ఐడియా ల్యాబ్స్ సిఇఒ పంకజ్‌దివాన్, డిజైన్ థింకింగ్ అనలిస్ట్ ఆఫ్ అమెజాన్ శ్రీకాంత్ హాజరయ్యారు. మైండ్ మ్యాపింగ్ టెక్నిక్స్ ఇన్ డిజైన్ థింకింగ్ గురించి శ్రీకాంత్ వివరించారు. పెరుమాళ్ళ మాట్లాడుతూ విద్యార్థినులు ఇలాంటి ఇన్నోవేటివ్ వర్క్‌షాప్‌లను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డిఎస్ మెచ్‌ఓడి హరికృష్ణ, డీన్.రమేష్‌బాబు, డాక్టర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

గోగినేని కనకయ్య విద్యా సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-గుంటూరు : విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్వాన్ గోగినేని కనకయ్య సేవలు మరువలేనివని నాగార్జునా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గోగినేని కనకయ్య 107వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని ఆర్‌విఆర్ బి.ఈడీ కాలేజిలో జయంతి వేడుకలు నిర్వహించారు. కనకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ అందుబాటులో లేని రోజుల్లోనే 'విద్య ద్వారా మనిషి ఉన్నత శిఖరాలను చేరుకుంటారని' భవిష్యత్ ఆలోచనతో గోగినేని కనకయ్య స్థాపించిన విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది ఉన్నత శిఖరాలను చేరారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మోటూరి రవికుమార్, మాజీ మేయర్ రాయపాటి మోహన్‌సాయి కృష్ణ, కళాశాల సభ్యులు డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఆర్‌విఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కనకయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రాయపాటి తదితరులు

ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు తోడ్పటు అందించటానికి అవసరమైన అన్ని కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. గురువారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ అవరణలో సర్ లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవిప్రకాష్‌రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ టి.లీలావతి, జాయింట్ ట్రాన్స్ పోర్టు కమిషనర్ కృష్ణవేణి, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె.స్వాతితో కలసి పాల్గొన్నారు. అవరణలో ఉన్న సర్ లూయి బ్రెయిలీ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలో 49 విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌ల్యాగ్ పోస్టులను పూర్తి మెరిట్, రోస్టర్ ప్రాతిదిపదికన పారదర్శకంగా భర్తీ చేయటం జరుగుతుందని, ఇప్పటికే 17 మందికి నియామక ఉత్తర్వులు అందించామని, మిగిలిని వాటిని వారంలోపే భర్తీ చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి పది చొప్పున 70 మోటరైజ్డ్ వాహనాలు అందించటం జరిగిందన్నారు. అంధులకు బ్రెయిలీ లిపితో ఉన్న ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అనంతరం బ్రెయిలీ లిపితో రూపొందించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త, కార్పోరేటర్ పద్మశ్రీ, దివ్యాంగుల సంక్షేమ సంఘాల నాయకులు హనుమంతరావు, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులు ప్రతిరోజూ పత్రికలు చదవాలి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు తదితరులు

గ్రూప్2 పరీక్షకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ప్రతి రోజూ పేపర్లు చదవాలని, తద్వారా జనరల్ నాలెడ్జ్‌కి ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. గురువారం పెదనందిపాడులో తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రంలో బాధ్యులు దొప్పలపూడి రమేష్‌బాబు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతు ఫిబ్రవరి 25న జరిగే ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష అభ్యర్థులు ముందుగా సమాధానం తెలిసిన ప్రశ్నలను పూర్తి చేయాలన్నారు. లక్షలాది మది అభ్యర్థులు పోటీ పడుతున్నారని, ఈ పోటీలో విజయం సాధించాలంటే ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు. కేవలం గైడ్లు, మెటీరియల్ కాకుండా కొని ప్రామాణికమైన పుస్తకాలను అధ్యయనం చేసి నోట్స్ రూపొందించుకోవాలని సూచించారు. కార్యకరకమంలో పిఎసిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య ప్రసంగించారు. అనంతరం నాట్స్ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి సహకారంలో అందజేసిన ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ఉచిత స్టడీ మెటీరియల్‌ను బాపయ్య చౌదరి తల్లిదండ్రులు నూతి సుబ్బారావు, సీతాదేవిలు ఆవిష్కరించారు. సదస్సులో విజ్ఞాన కేంద్రం బాధ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, డి భువనేశ్వరి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మక్కెన జవహర్ రాణి, గేరా మోహన్ రావు, ఎన్ వి ఎస్ నాగేశ్వరరావు, ఎన్ ప్రసాదు, మద్దూరి రమణ, షేక్ సలీం, షేక్ షమీ, కొమ్మినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కఠినమైన ఆపరేషన్‌కు సూపరింటెండెంట్ చొరవ

పాంక్రియాటిక్ కేన్సర్‌కు పాంక్రియాటికో డ్యూడెనెక్టమి ఆపరేషన్

నాలుగు గంటలపాటు శ్రమించిన వైద్యులు

ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ.8 లక్షల విలువ గల వైద్యం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

చికిత్స పొందిన రోగితో డాక్టర్ కిరణ్ కు మార్, వైద్య బృందం

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి జనరల్ సర్జరీ మూడో యూనిట్ వైద్యులు, జనరల్ సర్జరీ వైద్య నిపుణులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోగికి క్లిష్టమైన ఆపరేషన్ ను నాలుగు గంటల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం ఆర్ కె జి పాలెం కు చెందిన వెంకట నరసమ్మ గత రెండు నెలల నుంచి కామెర్ల వ్యాధితో బాధ పడుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రి కిగత ఏడాది నవంబర్ లో జనరల్ మెడిసిన్ విభాగానికి వచ్చి వివిధ పరీక్షలు చేసి గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి పంపించారు. ఆ విభాగం వైద్యులు కామెర్ల వ్యాధి కి సంబంధించి తీవ్రతను బట్టి స్టెంట్ వేశారు. అక్కడ ఎండోస్కోపీ లో క్యాన్సర్ గడ్డ ఉందని గుర్తించి జనరల్ సర్జరీ మూడో విభాగానికి రిఫర్ చేసిన్నట్లు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. నవంబర్ 29 వ తేదీన జనరల్ సర్జరీ మూడో యూనిట్ వార్డు లో రోగి చేరారు. వివిధ పరీక్షలు చేసిన తర్వాత చిన్న ప్రేగులో క్యాన్సర్ గడ్డ ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆపరేషన్ చేయాలనీ డాక్టర్ గోవిందా నాయక్ నిర్ణయించారు. గత నెల డిసెంబర్ 20 వ తేదీన కష్టతరమైన ఆపరేషన్ నాలుగు గంటల్లో విజయవంతంగా చేసినట్లు ఆయన చెప్పారు. ప్యాక్రియాస్ కు చిన్న ప్రేగు లో ఉన్న క్యాన్సర్ గడ్డ ఉందని గుర్తించి క్యాన్సర్ గడ్డ ను తొలగించారని ఆయన చెప్పారు. చిన్న ప్రేగును అతికించిన తర్వాత ఏమాత్రం లీక్ అయినా ప్రాణానికే ముప్పు ఉండేదని ఆయన చెప్పారు. రోగిని కష్టతరమైన వైద్యాన్ని విజయవంతం చేసారని ఆయన చెప్పారు. రోగి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో గురువారం డిశ్చార్జి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఆపరేషన్‌లో మూడో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ గోవిందా నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీనివాస్, యస్ ఆర్ డాక్టర్ మాధవి, పీజీ లు డాక్టర్ సల్మా, డాక్టర్ తన్మయ, డాక్టర్ సందీప్, సివిల్ సర్జన్ ఆర్‌ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

సేంద్రియ ఆహారం దివ్యౌషధం

ప్రజాశక్తి-గుంటూరు

సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన పంటలను మానవాళి ఆహారంగా తీసుకుంటే అవి దివ్యౌషధంగా పనిచేస్తాయని సహస్ర క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ ఎన్.శ్రీరామరెడ్డి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సహస్ర క్రాప్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆర్థిక సహకారంతో 'ఎంపవరింగ్ ఫార్మర్స్ ఆన్ ఆర్గానిక్ ఎన్‌రిచ్‌మెంట్ ఫర్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ క్రాప్స్ ' అనేఅంశంపై రైతులకు అవేర్‌నెస్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఆర్గానిక్ పంటలపై జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి యూనివర్సిటీ దత్తగ్రామాలైన వేజండ్ల, వడ్లమూడి, సుద్దపల్లి గ్రామాల నుంచి రైతులు హాజరయ్యారు. ముఖ్య అతిథి సహస్ర క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ ఎన్.శ్రీరామరెడ్డి మాట్లాడుతూ రసాయనాలు వినియోగించకుండా పూర్తిగా సేంద్రియ ప్రకతి వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయలు, పండ్లు, తిండి గింజలు, పప్పు ధాన్యాలు సాగుచేయడానికి అదనంగా శ్రమపడాల్సి వస్తుందన్నారు. అయితే ఆ శ్రమ వథాగా పోదన్నారు. సేంద్రియ ఆహారోత్పత్తులలో స్థూల, సూక్ష్మ పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచే 'యాంటీ ఆక్సిడెంట్స్' వంటి విశిష్ట పోషకాలు అత్యధిక మోతాదులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్‌చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరామరెడ్డి